అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులతో నరేందర్ రెడ్డి

హుజూరాబాద్ రూరల్: తుమ్మనపల్లి ఏకశిల పాఠశాలలో 'గురువు' ఆకృతిలో విద్యార్థులు

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న రేకుర్తి లయన్స్‌క్లబ్ బాధ్యులు

గురుభ్యోనమః

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సన్మానం

జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యా సంస్థల్లో, సంఘాల ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి సహచరులకు పాఠాలు బోధించారు. అలాగే విద్యాబుద్ధులు బోధిస్తూ తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను సన్మానించి గురుభక్తి చాటుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడారు.

కమాన్‌చౌరస్తా/ కలెక్టరేట్/ తెలంగాణచౌక్/ కొత్తపల్లి/ విద్యానగర్/ కరీంనగర్ రూరల్/ జమ్మికుంట/ హుజూరాబాద్ రూరల్/టౌన్/ ఇల్లందకుంట/సైదాపూర్/ వీణవంక/ చొప్పదండి/రామడుగు/గంగాధర/ మానకొండూర్ రూరల్ /మానకొండూర్/ శంకరపట్నం/తిమ్మాపూర్ రూరల్, చిగురుమామిడి, సెప్టెంబర్ 5: నగరంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించిన గురుపూజోత్సవంలో విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు. పారమిత విద్యాసంస్థల్లో విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావును విద్యార్థులు కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అద్వైత, వివేకానంద విద్యానికేతన్ పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ సొగాని కొమురయ్య, మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సొగాని పాల్గొని, ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అలాగే, సిద్ధార్థ, భగవతి, ఆర్వీటీ, బ్లూబెల్స్, జాన్సన్ గ్లోబల్, కాకతీయ టెక్నో పాఠశాలల్లో నిర్వహించిన వేడుకలు ఆకట్టుకున్నాయి. అలాగే, రేకుర్తి లయన్స్ క్లబ్‌లో సభ్యులు పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు.

నగరంలోని సీనియర్ సిటిజన్స్ డేకేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకుడు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు తోట లక్ష్మణరావును విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీసీడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రావు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మోసం అంజయ్య, సత్యనారాయణ, సీనియర్ సిటిజన్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రయాణించే ఉపాధ్యాయులు సుమతి, మాధురి, సురేశ్‌ను కరీంనగర్ రీజియన్ మేనేజర్ సుచరిత శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం సత్యనారాయణ, డిపో-1మేనేజర్ విజయమాధురి, పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య, స్టేషన్ మేనేజర్ అంజయ్య, సీఐ నజీర్ పాల్గొన్నారు.

కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్‌లో ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ, ప్రొఫెసర్లు పి.నితిన్, టి.రాజయ్య, ఆర్.సంజీవ్, ఎస్ .రమేశ్ బాబు, వి.శ్రీనివాస్, ఎ.జ్యోతిలక్ష్మి, టి.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఎం.సత్యప్రకాశ్, హరిజ్యోత్ కౌర్, ఎం.ఆంజనేయులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హాస్పిటల్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, కార్డియాలజిస్టులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అనీష్ పబ్బ, నెఫ్రాలజిస్టు డాక్టర్ రాం చందర్, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, సూపరింటెండెంట్ డాక్టర్ రవిమల్లారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ పాల్గొన్నారు.

ముకరంపురలోని వాణీనికేతన్ ఇంగ్లిషు మీడియం పాఠశాలలో బాల బాలికలు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రేణుక, ప్రిన్సిపాల్ కోట లక్ష్మారెడ్డి, కిడ్స్‌కేర్ ఇన్‌చార్జి సందీప్ జేసన్, సుమశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నగరంలోని సెయింట్ జార్జ్ సీబీఎస్ఈ, ప్యారడైజ్ విద్యా సంస్థల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ డా. పీ ఫాతిమారెడ్డి, ప్రిన్సిపాల్ భార్గవ్, వసంత, వైస్ ప్రిన్సిపల్స్ మధు, ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరీంనగర్ మండలం బొమ్మకల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్ దినేశ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు 'గురువు' ఆకృతిలో కూర్చొని గురుభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరేశ్, స్టాఫ్ ఇన్‌చార్జి శరత్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో అధ్యాపకులను పలువురు విద్యార్థులు చేనేత వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. కే మల్లారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో గురువులను సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు, కేజీబీవీలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజిరెడ్డి, కేజీబీవీ ప్రత్యేకాధికారి లావణ్య, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైదాపూర్ మండలం దుద్దనపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన ఉడిగె రాజశేఖర్ విద్యా వలంటీర్ తునికి శ్రావణికి రెండు నెలల గౌరవ వేతనం అందించారు.

ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవానికి హాజరైన తహసీల్దార్ రాణిని ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు.

చిగురుమామిడి మండలం కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం బానోత్ కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. గాగిరెడ్డి పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమానికి ఎంపీడీవో ఖాజామొయినొద్దీన్ హాజరై మాట్లాడారు. బొమ్మనపల్లి విస్‌డం, చిగురుమామిడి డార్విన్ స్కూల్, ఇందుర్తి ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో హెచ్ఎం కోల రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ సన్నిల్ల వెంకటేశం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ బత్తిని స్వప్న, వీవో అధ్యక్షురాలు రజిత, ఉపాధ్యాయులు నరసింహ స్వామి, రవీందర్, అనురాధ, అనిత, ప్రేమలత, పద్మ, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు సంపత్, సమ్మిరెడ్డి, అప్పాల సమ్మయ్య పాల్గొన్నారు.

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను మాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పొన్నం అనిల్ గౌడ్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు మోహన్ రావు, మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రసాదరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యార్థులు

శంకరపట్నం మండలం మొలంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. అలాగే మండలంలోని ఆయా పాఠశాలల్లో గురుపూజోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు.

మానకొండూర్ మండల కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలతో సన్మానించారు.

మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామ ఎస్ఆర్ పాఠశాల కరస్పాండెంట్ దొమ్మేటి పరశురాం గౌడ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో మానకొండూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ పంజాల శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

చొప్పదండి పట్టణంలోని వీణాధరి పాఠశాలలో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు మహేశుని మల్లేశం, క్లబ్ సెక్రటరీ మామిడి రాజేశ్ పవార్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎం రాజిరెడ్డి, లయన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ పెద్ది లక్ష్మీకాంతం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు వల్లాల కృష్ణహరి, కొల్లూరి ఆనందం, చింతల రవి, లయన్ సభ్యులు లక్ష్మయ్య, రాజు, శివకుమార్, బొల్లం సాంబమూర్తి పాల్గొన్నారు. భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ థెరిసా ఇంగ్లిష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోగా, ఆయనను పలువురు అభినందించారు.

గంగాధర మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గర్శకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల యాజమాన్యాలు లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి, వీరేశం, నర్సయ్య, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశం, గోపాల్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగు మండలం గోపాల్‌రావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని శైలజ, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, గోపాల్‌రావుపేట, కొల్లూరుపల్లి ప్రాథమిక పాఠశాలల ఇన్‌చార్జి హెచ్ఎంలు హరిప్రియ, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయిని జయశ్రీని సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి మోహన్, పీఆర్‌సీ మధుసూదన్‌రెడ్డి, పీజీఎస్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, వెంకటరమణ, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, గంగయ్య, డైరెక్టర్లు రాజిరెడ్డి, దామోదర్‌రెడ్డి, అంజియాదవ్ పాల్గొన్నారు.

గురువును సత్కరించిన ట్రైనీ కలెక్టర్

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ తన గురువును సత్కరించి సంతోషం వ్యక్తం చేశారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అజయ్ యాదవ్ కరీంనగర్ జిల్లాకు ట్రైనీ కలెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఆయనకు రోజూ సాయంత్రం తెలుగులో జిల్లా కేంద్రంలోని సప్తగిరి పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు గాజుల రవీందర్ పాఠాలు చెబుతున్నారు. ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనీ కలెక్టర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి, తన గురువులతో ఉన్న అనుబంధాన్ని తెలుగులోనే వివరించారు. ఇందులో భాగంగా, తాను కరీంనగర్ వచ్చినప్పటి నుంచి తనకు తెలుగు నేర్పిస్తున్న ఉపాధ్యాయుడు రవీందర్‌ను ప్రత్యేకంగా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పేయి, అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్‌తో కలిసి సత్కరించారు. ఈ క్రమంలో రవీందర్ ఆనంద భాష్పాలు కార్చారు. *- కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 5*

గాజుల రవీందర్‌ను సత్కరిస్తున్న ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్

ప్రముఖుల పరామర్శలు

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 5: ఎలబోతారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కట్ల లక్ష్మి భర్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కట్ల గౌతం రెడ్డి ఇటీవల గుండె పోటుతో మృతిచెందగా, గురువారం కుటుంబ సభ్యులను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరామర్శించారు. ఆయన వెంట కరీంనగర్ సింగిల్ విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు చల్ల రామక్క, చల్ల లింగారెడ్డి, కట్ల సంజీవరెడ్డి, బుచ్చాల కొమురయ్య, నాయకులు ఉన్నారు.

మానకొండూర్/ రూరల్, సెప్టెంబర్ 5: మండలంలోని కెళ్లేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కనకం అనిల్ కుమార్ తండ్రి కొమురయ్య ఇటీవల మృతి చెందగా, గురువారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పరామర్శించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కల్వల సత్యనారాయణ తల్లి బుచ్చమ్మ ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచులు రామంచ గోపాల్ రెడ్డి, సాయవేని రాజు, అడెపు రాజేశం, మాతంగి పుల్లయ్య, నాయకులు సంపత్ గౌడ్, పిట్టల మధు, బోడ రాజశేఖర్, పిండి సందీప్, సాదవేణి రాజు, సంపత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ వసతి గృహాల్లో సీట్ల సంఖ్య పెంచాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 5: ఏటేటా పెరుగుతున్న డిమాండ్ మేరకు జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో సీట్ల సంఖ్య పెంచాలని హాస్టల్ పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారుపాక వెంకటస్వామి డిమాండ్ చేశారు. ముకరంపురలోని ఆసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అసోసియేషన్ ప్రతినిధుల సమావేశమంలో ఆయన మాట్లాడారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో హెచ్‌పీఏ జిల్లాశాఖ ప్రతినిధులు పేర్యాల రఘుపతి రావు, తణుకు భాస్కర్, తంగెళ్లపల్లి వెంకటేశం, వొద్దమల్ల రాజు, నుస్తులాపూర్ లింగమూర్తి, రావుల రాములు, ఐత్‌పల్లి నారాయణ తదితరులు ఉన్నారు.

'ఇంటి స్థలం ఇంకెప్పుడిస్తరు?'

కలెక్టరేట్, సెప్టెంబర్ 5 : ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇంటిస్థలం ఇంకెప్పుడిస్తారంటూ తెలంగాణ ఉద్యమకారులు ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లాశాఖ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని భగత్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆసంఘం జిల్లా శాఖ కార్యదర్శి వెగ్గలం హరికిషన్ మాట్లాడుతూ, ఉద్యమకారులను సత్వరమే గుర్తించి 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉద్యమకారులు సర్దార్ మణిందర్‌సింగ్, తెలంగాణ రఘువీర్, మహ్మద్ ఇంతియాజ్, రాజ్‌మహ్మద్, అరుకాల వీరేశం, ఇట్టబోయిన మారుతి, పెద్దిరాజు విజయభాస్కర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

తొలగించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తిరిగి తీసుకోవాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 5: గురుకుల వసతి గృహాలు, విద్యా సంస్థల్లో తొలగించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తిరిగి తీసుకోవాలని తెలంగాణ నిరుద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బి.రాహుల్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, నిరుద్యోగులకు శాశ్వత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం అన్యాయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

పెన్షన్‌దారులు బ్యాంక్ ఐఎఫ్ఎస్‌సీ కోడ్ నమోదు చేసుకోవాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 5: బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ జమకాని పెన్షన్‌దారులు వెంటనే ప్రస్తుత బ్యాంకు ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ట్రెజరీలో నమోదు చేసుకోవాలని జిల్లా కోశాగార కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ పి.నాగరాజు తెలిపారు. సాంకేతిక సమస్యలు ఏర్పడడంతో జిల్లాలో 400 మంది పెన్షన్‌దారుల ఖాతాల్లో ఇప్పటి వరకు పెన్షన్ జమకాలేదని గుర్తించినట్లు పేర్కొన్నారు. వీరంతా తమ ఖాతా బుక్కుల మొదటి పేజీ జిరాక్స్ ప్రతిని జిల్లా కోశాగార కార్యాలయంలో అందజేసిన అనంతరం వారి ఖాతాల్లో పెన్షన్ జమ చేయనున్నట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 5: ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ సూచించారు. గురువారం జూబ్లీనగర్‌లో ఫాతిమా నగర్ ఆడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ ప్రీతితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కుట్టు శిక్షణలో నైపుణ్యం సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏ సంజీవరావు, డీపీఎం ప్రవీణ్, ఏపీఎం భార్గవ్, సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సిస్టర్ అరుణ, గ్రామ అధ్యక్షురాలు మల్లేశ్వరి, సీఏ మునీశ్వరి గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సీసీ కనకయ్య, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూప, రమేశ్, స్రవంతి, మౌనిక, మహిళలు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 5: కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితా సవరణకు సహకరించాలని ఆర్డీవో రమేశ్‌బాబు కోరారు. కేసీ క్యాంపులోని ఆర్డీవో కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హుజూరాబాద్ తహసీల్దార్ కనకయ్య, నాయకులు కేసరి మధు, రాజు, సొల్లు బాబు, రాజేశ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

అర్కండ్ల కాజ్ వేను పరిశీలించిన ఏసీపీ

శంకరపట్నం, సెప్టెంబర్ 5: అర్కండ్ల కాజ్ వే వద్ద వాగు ప్రవాహాన్ని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ గురువారం పరిశీలించారు. వాగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఎవరూ వాగు దాటే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, వర్షాలు కురిసిన ప్రతిసారి వాగు పొంగడంతో ప్రయాణికులు, రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. ఇక్కడ కాజ్ వేపై వంతెన నిర్మిస్తేనే తమ ఇబ్బందులు తీరుతాయని తెలిపారు. ఇక్కడ హుజూరాబాద్ రూరల్ సీఐ వెంకట్, ఎస్ఐ కే రవి, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

ఆటో సంఘర్షణ యాత్రను విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 5: రవాణా రంగ కార్మికుల సమస్యలపై జిల్లా పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ఈ నెల 23. 24 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన ఆటో సంఘర్షణ యాత్ర పోస్టర్‌ను గురువారం గణేశ్ నగర్ ఆటో స్టాండ్ వద్ద యూనియన్ జిల్లా అధ్యక్షుడు రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాత్ర 23న వీణవంక మండల కేంద్రంలో ప్రారంభమవుతుందని, 24న నగరంలోని గీతాభవన్ వద్ద సాయంత్రం 3 గంటలకు నిర్వహించే సభతో ముగుస్తుందని తెలిపారు. రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆటో సంఘర్షణ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. యూనియన్ నాయకులు కనకయ్య, వెంకటేశ్, మల్లేశం, రాజశేఖర్, సంపత్ పాల్గొన్నారు.

పోషకాహార విలువలపై అవగాహన

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 5 : నగరంలోని మంకమ్మతోట శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం నేషనల్ న్యూట్రిషన్ వీక్ సందర్భంగా పోషకాహార విలువలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వన్ హాస్పిటల్ డైటీషియన్ ఏ రవితేజ హాజరై, విద్యార్థులకు పోషకాహార ప్రాముఖ్యత, విలువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, న్యూట్రిషన్ విభాగాధిపతి రాగిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆసరా' ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 5 : జిల్లా కేంద్రంలో ఆసరా ఫౌండేషన్ కరీంనగర్ (ఆపదలో సహాయానికి రా) స్వచ్ఛంద సంస్థను ప్రారంభించినట్లు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రాపోలు గోపీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె మురళీ ముఖ్య అతిథిగా హాజరుకాగా, సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ రాపోలు గోపీ కృష్ణ ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు, కళాశాల పూర్వ విద్యార్థులు 20 మంది రక్త దానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, బీ సంపత్ కుమార్, డాక్టర్ అలీఖాన్, కొలగాని శ్రీనివాస్, ఆసరా ఫౌండేషన్ బాధ్యులు కె. ప్రవీణ్ కుమార్, జి. తిరుపతి, ఎం. రవి చందర్, ఎస్. నిఖిల్ , పి. సంతోష్ కుమార్, ఎ. సిరి, సభ్యులు పాల్గొన్నారు.

తుమ్మనపల్లి వాసికి డాక్టరేట్

హుజూరాబాద్ రూరల్, సెప్టెంబర్ 5: తుమ్మనపల్లి గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గొడిశాల పరమేశ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. 'మధ్యతరహా రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తికి అవకాశాలు, సవాళ్లు' అంశంపై సీనియర్ ప్రొఫెసర్ రెడ్యానాయక్ పర్యవేక్షణలో ఆయన పరిశోధన చేశారు. డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసిన పరమేశ్, ఇటీవలే వరంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీపై వెళ్లారు. డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఆయనను హుజూరాబాద్ కశాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాదేవి, అధ్యాపకులతో పాటు తుమ్మనపల్లి మాజీ సర్పంచ్ గూడూరి ప్రతాప్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఏనుగు సత్యనారాయణరెడ్డి, మాజ